## కథ

**డా.సి.ఎం.అనూరాధ**

# కల నిజమాయెగా!

నా గురించి నేను చెప్పుకోవడం కాదు గాని చిన్నప్పటి నుంచి కథలు రాయాలనే తపన నాలో ఎంతగానో ఉండేది. అలా దాదాపుగా యాభై కథలు రాశాను. కానీ ఒక్కటీ పోస్ట్ చేయలేదు. రాసిన కథలన్నింటినీ నా పెట్టెలో భద్రపరచుకుని అప్పుడప్పుడు బయటకు తీసి, చదువుకొని మురిసిపోయి తిరిగి ఆ ఇనుప పెట్టెలో భద్రపరచుకొనేదాన్ని. ఇది గమనించిన మా చెల్లి ఓసారి అననే అంది. "పిసినారి పాపయ్యలాగా కథలన్నీ ఈ ఇనప్పెట్టెలో పెట్టుకొని రహస్యంగా చదువుకుంటున్నావ్! ఏదో ఒక రోజు ఒక దొంగ వచ్చి నీ పెట్టెలో ఏముందో అనుకుని తీసుకెళ్తాడులే" అని. అది విని నేనేడుస్తుంటే మా అమ్మ ఓ అద్భుతమైన సలహా ఇచ్చింది.

"ఈ కథలన్నీ పెట్టెలో దాచే బదులు పోస్ట్ చేయి మధూ! పదిమందీ చదివితే నీకు మంచి పేరు వస్తుంది" అని.

సరే అని ఓ సుముహూర్తాన నా మొదటి కథను పోస్ట్ చేశాను. ఇక ఆ రోజు నుంచీ నా కలల్లో నేనో గొప్ప రచయిత్రినైపోయినట్లు, నా పేరు ఆంధ్రదేశం యావత్తూ మారుమోగినట్లు కనిపించేది. రోజూ పోస్ట్ కోసం ఎదురు చూసేదాన్ని. కానీ ఒక రోజు నా కథ వెనక్కొచ్చింది. నే ఊహించని విధంగా, నా కలలన్నీ కల్లలు చేస్తూ నా మొదటి ఆణిముత్యం వెనక్కు రావడంతో నాకు చెప్పలేనంత దుఃఖం వచ్చింది.

ఎవరి కంటబడకుండా ఆ కవర్‌ని దాచేశాను. నా దుఃఖంలో నేనుండగా పులిమీద పుట్రలా నెక్స్ట్‌డే ఓ గ్రీన్ కలర్ కార్డుని పోస్ట్‌మేన్ ముసిముసిగా నవ్వుతూ విసిరేసి వెళ్లాడు. నేను తీసుకునే లోగా నా చెల్లి ఉషా "అరే! ఈ కార్డ్ వెరైటీగా ఉందే! ఇందులో ఏముందో చూద్దాం" అంటూ కార్డ్‌లో ఉన్న మేటర్ మొదటి నుంచి చివరి వరకూ చుట్టుపక్కల మినిమమ్ పది కిలోమీటర్ల పరిధి వరకూ వినిపించేలా చదివింది.

సరిగ్గా ఈమె చదువుతుండగా నా క్లాస్‌మేట్ రవి ఆ దారిలో వెళ్తూ విషయం మొత్తం విన్నాడు. ఇంతకీ ఆ గ్రీన్ కార్డ్‌లో ఏం మేటర్ ఉందంటారా? తప్పదుగా? వినండి. కానీ ఈ విషయం ఎక్కడా చెప్పకండేం.

"ఆర్యా! అమ్మా! మీరు మాకు కథ పంపినందుకు సంతోషం కానీ స్వీకరించలేకపోయినందుకు చింతిస్తున్నాం"

ఇదండీ ఆ కార్డులోని మేటర్.

"కథ స్వీకరించకపోతే పోయారు. దుర్మార్గులు నలుగురికీ తెలిసేలా ఈ పోస్ట్ కార్డేమిటీ! వాళ్లని కసిదీరా తిట్టుకున్నాను. ఉష ముద్దు పేరు ఎయిర్ (ఆలిండియా రేడియో) ఇక చెప్పాలంటారా? సగం కాలేజీకి ఈ విషయం తెలియజేసింది. ఇక నా క్లాస్‌మేట్ రవి తన వంతు బాధ్యత తనూ నెరవేర్చాడు. ఉష లౌడ్ స్పీకర్‌లా గట్టిగా చదివినప్పుడు సగం ఊరు వినేసింది. ఈ విధంగా నా కథ తిరిగొచ్చిందన్న విషయం ఎలాగైతేనేం ఊరు ఊరంతా తెలిసిపోయింది. ఎవరైనా ఎదురయితే కుశలప్రశ్నల బదులు "నీ కథ తిరిగొచ్చిందటగా!" అని అడిగేవాళ్లు. నా మొదటి కథ ఇంత సీన్ క్రియేట్ చేయడంతో ఇక కథలు రాయడానికి ఫుల్‌స్టాప్ పెట్టాను. అంతేకాక ముందు రాసిన కథలను కూడా పోస్ట్ చేయలేదు. ఈలోగా చదువు, మ్యారేజ్, జాబ్ అన్నీ ఒకదాని వెనకొకటి చకచకా జరిగిపోయాయ్. ఎప్పుడైనా కథలు రాయాలనిపించినా మొదటి కథ తతంగం గుర్తొచ్చి కామ్‌గా ఉండిపోతాను.

ఈ విధంగా మరుగుపడిన నా కథాపర్వం ఇంతటితో ముగిసిపోయేదే. కానీ ఓ రోజు అమ్మ మా వారితో మాట్లాడుతూ మాటల సందర్భంలో అంది. "మాధవి కథలు చాలా బాగా రాసేది బాబూ! అవన్నీ ఇంకా పాత ట్రంకులో అలాగే ఉన్నాయ్!" అమ్మ మాటలు ఇంకా పూర్తి కాకనే మా వారు నా వైపు భయంగా చూశారు.

"నిజం బాబూ! కానీ మొదటి కథ పంపించినపుడు ఉష చేసిన గొడవ వల్ల ఇది కథలు రాయడం మానేసింది గానీ లేకపోతే ఈ రోజుకు పేరున్న రచయిత్రిగా స్థిరపడిపోయేది" అంటూ నా మొదట కథ వైనం ఎ టు జెడ్ తెలియజేసింది. విషయం అంతా విన్న మా వారు ఇప్పుడే వస్తానంటూ గబగబా బయటకెళ్లారు. అర్థంకాక మేము అలా చూస్తుండగానే చేతిలో పెద్ద ప్యాకెట్‌తో తిరిగొచ్చారు.

"అత్తయ్యగారూ! మీరు రేపు ఊరెళ్తున్నారు కదా! ఈ ప్యాకెట్ ఉషకివ్వండి దానితో పాటూ ఈ లెటర్ కూడా ఇవ్వండి" అంటూ ఓ స్లిప్, ఆ ప్యాకెట్ ఇచ్చారు. ఆయనటు వెళ్లగానే నేనూ, అమ్మ క్యూరియాసిటీ చంపుకోలేక లెటర్ చదివాం. ఇలా ఉంది.

"ఉషా! ఆంధ్ర పాఠక లోకానికి నీవు చేసిన సహాయం ఎనలేనిది. లేకపోతే మీ అక్క రచనలు చదివి ఎందరో దిక్కులేని చావు చచ్చేవారు. నీవు చేసిన ఈ సహాయానికి అఖిలాంధ్ర మరియు ప్రవాసాంధ్ర పాఠక మహాశయులందరి తరఫునా నీకీ డ్రెస్ ప్రెజెంట్ చేస్తున్నాను" లెటర్ మొత్తం చదివాక నాకు వాళ్లిద్దరి మీదా చెప్పలేనంత కోపం వచ్చింది. తప్పకుండా నేను తిరిగి కథలు రాసి, అచ్చులో చూపించి నా తడాఖా ఏంటో వాళ్లకి తెలియజేస్తాను" శపథం చేశాను. అమ్మ నాకు వంత పాడింది.

మరుసటి రోజు ఉదయం కాఫీ కప్పు అందిస్తూ మా వారితో చెప్పాను. "నేను తిరిగి కథలు రాయాలనుకుంటున్నా" ప్రక్కన బాంబుపడ్డట్లు అదిరిపడ్డారు. ఫలానా పత్రికలో కామెడీ కథల పోటీ నిర్వహిస్తున్నారు. నేను పార్టిసిపేట్ చేస్తున్నా" అని చెప్పాను.


"అయ్యో! ఆ పత్రిక పాఠకులకు ఎంతటి పెనుప్రమాదం ముంచుకొచ్చింది" అంటూ తెలిసిన వాళ్లందరికీ ఫోన్ చేయసాగారు.

"మీరెవరైనా ఫలానా పత్రిక తెప్పిస్తున్నారా! మీ సమాధానం అవును అయితే ఇక నుంచీ కథలు ముఖ్యంగా కామెడీ కథలు చదివేటప్పుడు జాగ్రత్తగా డాక్టర్ పర్యవేక్షణలో ఉండండి" అంటూ, అవతల వాళ్లకి విషయం అర్థం కాక డీటైల్స్ అడిగినట్లున్నారు. నేను కథ రాస్తున్న విషయం చెప్పి ముందు జాగ్రత్తగా హెచ్చరిద్దామని ఫోన్ చేశాను అని పెట్టేశాడు.

ఇంతలో మా చిన్నమ్మాయి "ఎందుకు నాన్న

గారు! అమ్మ రాసే కథలకు అంత భయపడుతున్నారు" అంటూ వచ్చింది. పెద్దమ్మాయి అయితే ఇలాంటి పిచ్చి ప్రశ్నలడగదు. అది నా పార్టీ. చిన్నది ఆయన గారి పార్టీ.

"అయ్యో! పిచ్చి తల్లీ! ఎంత అమాయకంగా అడుగుతున్నావే! మీ అమ్మ మొదటి కథ రాసి ఓ పత్రికకు పంపిస్తే వాళ్లు రెండే రోజుల్లో దాన్ని తిరిగి పంపిస్తూ "అమ్మా! మీ కథ చేరింది. చదివాము. మా స్టాఫ్‌లో ముగ్గురికి పిచ్చి పట్టి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. ఇద్దరు కొనప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు. తల్లీ! మేం నిన్ను రిక్వెస్ట్ చేసుకునేదేమిటంటే దయచేసి మీరు మీ కథలను మా శత్రుపత్రిక అయిన 'పిచ్చి మాలోకం'కు పంపించండి. మీకు రెట్టింపు పారితోషికం ఇస్తాము. మా మీద దయ ఉంచి మా పత్రికకు ఇకపై మీ కథలను పంపకండి. నమస్కారం."



అంటూ ఓ లెటర్ కూడా రాశారు. ఏదో మన అందరి అదృష్టం బావుంది. ఆ దెబ్బతో మీ అమ్మ కథలు రాయడం మానేసింది" అంటూ మా వారు చిన్నదానితో నా కథల గురించి ఉన్నవీ లేనివీ కల్పించి చెప్పసాగారు.

ఏది ఏమైనా సరే నేను తిరిగి కథలు రాయాలి. నా అభిమాన పత్రికలో నా కథలను చూసుకోవాలి అని డిసైడ్ చేసుకున్నాను. కామెడీ కథల పోటీకి గడువు ముగియబోతోంది. దానికితోడు మా పి.యమ్ (పని మనిషి)గారు నామం పెట్టేసింది. ఎలాగైనా కథ గడువులోగా పంపించాలని తీవ్రమైన తపనతో గబగబా పనులన్నీ చేసుకుని హడావుడిగా వంట ముగించేసి కథను తీర్చిదిద్దడంలో మునిగిపోయేదాన్ని.


ఓ రోజులాగే హడావుడిగా సాంబార్ చేశాను. నిజం చెప్పొద్దూ! నాకు దాని రంగు, రుచి, వాసనలకు భయమేసింది. "ఆ ఏముందిలే" అనుకుంటూ తీసుకెళ్లి డైనింగ్ టేబుల్ మీద పెట్టాను. ఇంతలో పిల్లలు స్కూల్ నుంచి వచ్చారు. చిన్నది ఆ సాంబార్‌ని చూడగానే నాకు కడుపు నొప్పిగా ఉంది అన్నం వద్దు అనేసింది. చివరకు అందరం బ్రతిమాలితే సాంబార్ గిన్నె పక్కకు తీస్తే గానీ అన్నం తినని డిక్లేర్ చేసింది. ఇక పెద్దమ్మాయి మొహమాటానికి పోయి మరీ దేవుని ప్రసాదం లాగ ఒక టేబిల్ స్పూన్ సాంబార్ వేసుకుంది. "అదేమిటే! మరీ ప్రసాదంలా" అంటూ ఒక గరిటె దాని ప్లేట్లో గుమ్మరించాను. అది కళ్లనీళ్ల పర్యంతమయింది. ఇంతలో వాళ్ల నాన్నగారు రంగ ప్రవేశం చేశారు. ఆయన్ని చూడగానే చిన్నదానికి ఏడుపు ముంచుకొచ్చింది.

"ఎందుకమ్మా! ఏడుస్తున్నారు" అంటూ అడిగారు.

పిల్లలు సాంబార్ విషయం చెప్పగానే "ఏదీ! నేను టేస్ట్ చూస్తానాగండి" అంటూ ఒక స్పూన్ నోట్లో వేసుకొని గట్టిగా అరచి పడిపోయారు. ఏమైందో అని హడలిపోయాను.

"ఇంత భయంకరంగా సాంబార్ చేయడం ఏ బుక్‌లో చూసి నేర్చుకున్నావ్" అంటూ పిల్లల ప్లేట్స్ తీసికెళ్లి బయట గుమ్మరించారు. మామూలుగా అక్కడ అన్నం పెట్టగానే నాలుగైదు కుక్కలు వచ్చి పోట్లాడుకొని మరీ తినేవి. ప్రతీరోజూ ఇవాళ అన్నం పెట్టి పది నిమిషాలయినా ఒక కుక్క కూడా రాలేదు.





నేను భయపడుతున్నట్లే చిన్నది అడిగింది. "ఎందుకు నాన్నగారూ ఇవాళ కుక్కలు రాలేదు" అంటూ అమాయకంగా. ఇక అయిపోయింది నా పని.

"అవేమైనా మీలాంటి అమాయకులా తల్లీ మీ అమ్మ చేసిన ఈ సాంబార్ తినడానికి. అవి దూరం నుంచే వాసన పసిగట్టి తప్పించుకున్నాయి" అన్నారు.

నేను ఆ కుక్కలన్నింటికీ మనసులోనే శాపాలు పెట్టాను. ఒక్క కుక్కయినా వచ్చి ఈ అన్నం తిని ఉంటే నేనీ మాటలన్నీ పడేదాన్ని కాదుగా! దిగులుగా బయటే కూర్చున్నాను. ఇంతలో శబ్దం ఏదో అవుతుంటే తలెత్తి చూశాను. నా కళ్లు సంతోషంతో మెరిశాయి. "బ్లాకీ" వచ్చి అన్నం తింటోంది. ఇంతలో మా చిన్నది కూడా ఈ దృశ్యం చూసింది. అదేదో ఎనిమిదో వింతను చూస్తున్నట్లు పరుగున వెళ్లి వాళ్ల నాన్నకి చెప్పేసింది. ఇప్పుడేం సమాధానం చెప్తారన్నట్లు చూశాన్నేను.

"చిన్నోడా! బ్లాకీ ఇవాళ స్కూల్లో చాలా తక్కువ మార్కులు తెచ్చుకుందట. వాళ్ల మమ్మీ దానిని మొహం వాచేలా చీవాట్లు పెట్టి ఇంకా అక్కడ నిలుచున్నావేం. సిగ్గు లేకుండా! ఇలాంటి బ్రతుకు బ్రతికే కంటే ఆ 'సి-26' (మా ఇంటి నెంబర్లేండి) కెళ్లి సాంబార్ తిని చావరాదూ" అని తిట్టిందట. అందువల్ల బ్లాకీకి జీవితం మీద విరక్తి పుట్టి ఇలా వచ్చింది." సమాధానం నాకు చెప్పారో, చిన్నదానికి చెప్పారో తెలీలేదు నాకు.

మా నైబర్స్ ఒకరిద్దరు ఈ మాటలు విని నా వైపు భయంగా చూస్తూ లోపలికెళ్లారు.

చిన్నది అన్నం తింటున్న బ్లాకీని జాలిగా చూస్తూ "అలా అయితే ఇక బ్లాకీ ఇప్పుడు చచ్చిపోతుందా నాన్నగారు" అంటూ అడుగుతోంది. నాకు తల కొట్టేసినట్లయింది.

ఇంతలో ఊరి నుంచి మా పెద్దనాన్నగారు వచ్చారు. కాళ్లు కడుక్కున్నాక "భోంచేద్దురు గాని రండి" ఆహ్వానించాను నేను. "దొరికిపోయాడు జీవుడు" ఆయన వైపే జాలిగా చూస్తూ గొణిగాడు మా ఆయన. "లేదమ్మా! భోంచేసే వచ్చాను" అన్నారాయన. "బ్రతికిపోయాడు" నిట్టూర్చారు మా వారు.

ఇక రాత్రి పడకలు ఏర్పాటు చేస్తుంటే ఆయన న్నారు. "నేను ఆరుబయటే పడుకుంటానమ్మా! చల్లగా ఉంది. మీ ఇంటి దగ్గర దోమలు లేవు. హాయిగా ఉంటుంది. మాకయితే దోమలు ఇలా బయట కూర్చోనివ్వవు కదా! అని.




"ఎలా ఉంటాయండీ మాకు దోమలు మా ఆవిడ చేసే సాంబార్ వాసనకే చచ్చూరుకుంటాయి. మీరూ ఓ పని చేయండి. ఈ సాంబార్ కాస్త ఓ బాటిల్లో తీసికెళ్లి మీ ఇంటి చుట్టూ చల్లండి. ఇక మీ చుట్టుపక్కల ఓ కిలోమీటర్ పరిధి వరకూ దోమలుండవు. సైడ్ ఎఫెక్ట్ లేని క్రిమి సంహారిణి ఇది. ఇంకా మీ చేలల్లో చీడపురుగు వస్తుంటే కూడా ఈ సాంబార్ కాస్త స్ప్రే చేస్తే చాలు. మంచి పంట మీ చేతికొస్తుంది." మా వారు అవకాశం దొరికింది కదా అని నా వంటను తన ఇష్టం వచ్చినట్లు గేలి చేస్తున్నారు.


ఇదంతా నేను కథలు రాయడానికి సన్నద్ధం అవడం వల్లే జరిగిందని మా పెద్దనాన్నతో చెప్పి వాపోయారు.

ఒక్క రోజు వంట సరిగా రాకపోతే ఇంత రాద్ధాంతం చేయాలా! నేను తిరిగి కథ రాయడంలో మునిగిపోయాను. అప్పుడే చెప్పాను మా ఇంట్లో వాళ్లకి "నవ్విన నాప చేనే పండుతుంది. పద్దవాళ్లెప్పుడూ చెడ్డ వాళ్లు కారు. నా కథ తప్పక 'భూమి'లో ప్రచురించబడుతుంది." అంటూ.

ఈ విధమైన ఆటుపోట్లు ఎన్నిటినో తట్టుకుని గడువులోగా మంచి కథ రాసి పంపాను. పదిహేను రోజుల తర్వాత నాకో కవరొచ్చింది. మా వారు పోస్ట్‌మేన్ చేతి నుంచి టక్కున తీసుకొని చూశారు.

"ఇంకేముంటుంది అమ్మా! మీ కథ స్వీకరించలేదు అని పత్రిక వారు రాసిన లేఖ అయి ఉంటుందిలే" అంటూ ఉత్సాహంగా కవర్ ఓపెన్ చేసి చూశారు.

ఒక్కసారిగా "ఆ..." అంటూ పడిపోయారు. ఆయన ముఖాన నీళ్లు చల్లి లేపి నేనూ కవర్ చూశాను. నా కళ్లు నేనే నమ్మలేకపోయాను. నా ఎన్నో రోజుల కాదు, కాదు సంవత్సరాల కల నిజమైంది. నా కథ ప్రచురణకు స్వీకరించబడింది. అది కూడా మొదటి బహుమతితో, ఈసారి పడిపోవడం నా



## క్రేజుంటే అంతే మరి!

లారా దత్తా హీరోయిన్‌గా 'బ్లూ' అనే సినిమా తయారవుతోంది. ఓ నిధి గురించి సముద్ర జలాల్లోనే ఎక్కువగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమాలో ఓ హాట్ హాట్ ఐటమ్ సాంగ్ వుందిట. దీన్ని చేస్తున్నది మరెవరో కాదు, కత్రినా కైఫ్. పది రోజుల షూటింగ్‌కి ఈ పాటకి డాన్స్ చేయడానికి గాను కత్రినాకి కోటిన్నర వరకూ ముట్టినట్టు బాలీవుడ్‌లో తెగ చెప్పుకుంటున్నారు. కత్రినాయా మజాకా!